క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు అవసరం


క్లోరినేషన్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ వనజ

సింగరాయకొండ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ తాటిపర్తి వనజ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద గల పంపుహౌస్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. సర్పంచ్ వనజ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం తాగునీటిని క్లోరినేషన్ చేయాలని అప్పుడే సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. క్లోరినేషన్ చేయడంలో అశ్రద్ధ వహించవద్దని స్పష్టం చేశారు.

బాధ్యతాయుతంగా ఉండాలి


తనిఖీ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని, సకాలంలో పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డు, రాజీవ్ నగర్ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. పథకాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ


బాధ్యతలు స్వీకరిస్తున్న హజరత్తయ్య

సింగరాయకొండ: సింగరాయకొండ సీఐగా టి.హజరత్తయ్య శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహిస్తానని, తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రజలు సహకరించాలని కోరారు. నూతన సీఐని ఎస్సై టి శ్రీరామ్, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చేపల వేటకు నైపుణ్య పరీక్ష


మాట్లాడుతున్న ఫిషరీస్ ఏడీ ఉషారాణి

మద్దిపూడి: మండలంలోని గార్లపేట గ్రామానికి చెందిన జాలర్లకు శుక్రవారం కనిగిరి మండలం పునుగోడు రిజర్వాయర్‌లో నైపుణ్య పరీక్ష నిర్వహించినట్లు ఫిషరీస్ ఏడీ ఉషారాణి తెలిపారు. ఎస్టీ సామాజికవర్గానికి చెందిన మత్స్యకారులకు నూతన ఇన్‌ల్యాండ్ ఎఫ్‌సీఎస్ ఏర్పాటు కోసం స్కిల్ టెస్ట్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షకు 28 మంది హాజరయ్యారని, చేపల వేటపై సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. ఆమె వెంట మత్స్యశాఖ అధికారులు ఎస్‌వీఎస్ వర్షిణి, మణికంఠ, చంద్రశేఖర్ ఉన్నారు.

ఎస్సైని అభినందించిన ఎస్పీ



ఎస్పీ నుంచి ప్రసంస పత్రం అందుకుంటున్న ఎస్సై

మద్దిపూడి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎస్సై సీహెచ్ శివబసవరాజును ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సైకి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా


సమావేశానికి హాజరైన అధికారులు

కొండపి(సింగరాయకొండ): కొండపి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడిందని ఎంపీడీఓ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 12 మంది సభ్యులకుగాను కేవలం ముగ్గురే హాజరయ్యారని, సమావేశం నిర్వహణకు నలుగురు సభ్యులైనా ఉండాలన్నారు. సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు వచ్చినా కోరం లేకపోవడంతో అంతా వెనుదిరిగారు.

నమ్మక ద్రోహం

కంచే పొలాన్ని మేస్తే యజమాని ఏం చేయగలడు? కొండంత అండగా నిలవాల్సిన ప్రభుత్వమే మొండి చేయి చూపిస్తే అన్నదాత ఏ దారి చూసుకోగలడు? దుక్కి దున్ని.. మందు చల్లి..కోత కోసి.. కుప్పకొట్టే రైతన్న అందరికీ ఆకలి తీర్చితే.. రక్తాన్ని ఇంధనంగా మార్చి.. ప్రతి ఒక్కరికీ రక్తం పట్టేలా చేస్తుంటే.. ఆ కష్ట జీవి కష్టాలు పట్టనంటే ఎలా? రైతు సాయం అందించకుండా చోద్యం చూస్తుంటే ఎలా?


భూమిలో మొలకెత్తిన కంది

- ఖరీఫ్ దాటినా రైతులకు అందని సాయం
- అన్నదాత సుఖీభవ పథకం ఎక్కడ?
- రూ.20 వేల సాయం ఎప్పటికి అందుతుందో..

కనిగిరి రూరల్:

ప్రభుత్వాల మధ్య పోటీ ఉండవచ్చు.. వాటి రాజకీయ ప్రయోజనాలు ఎలాగైనా ఉండవచ్చు. కానీ పట్టెడన్నం పెట్టే రైతన్నపై కూడా పగబట్టాలా? ఖరీఫ్ అదనులో ఎలాంటి సాయం చేయని నేటి కూటమి ప్రభుత్వం అన్నదాతల ఉసురు తీస్తోంది. ఈ సీజన్‌లో కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో పరిధిలో కంది, మినుము, బొబ్బర్లు, వరి తదితర పంటలు సాగు చేయడం ఆనవాయితీ. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మే నెలలోనే రైతు భరోసా సాయం చేశారు. ఇది ఆర్థికంగా వారికి వెన్నుదన్నుగా నిలిచింది. కానీ నేటి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ కింద సాయం చేస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్, నారాలోకేష్‌లు ఇప్పుడు నోరు విప్పడం లేదు. ప్రకటించిన రూ. 20 వేలు అందుతాయో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

వైఎస్సార్ సీపీ ఐదేళ్లలో పాలనలో రైతులు రైతు భరోసా లబ్ధి వివరాలు (2019– 2024 వరకు)

మండలాలు	రైతులు	లబ్ధి కోట్లలో (రూ)
కనిగిరి	10,534	12.08
వెలిగండ్ల	6526	7.4
పామూరు	8251	9.5
పీసీపల్లి	6817	7.8
సీఎస్‌పురం	5969	6.83
హెచ్‌ఎంపాడు	7524	8.45
మొత్తం రైతులు:	45,621	రూ 52. 07 కోట్లు

55 వేల ఎకరాలు..

కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల్లో సుమారు 55 వేలకు పైగా ఖరీఫ్ సాగు విస్తీర్ణం ఉంది. అందులో అత్యధికంగా కంది పైరును రైతులు సాగు చేస్తారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇప్పటికే కొందరు రైతులు కంది, బొబ్బర్లు వగైరా పంటలు సాగుకు విత్తులు నాటగా, మరి కొందరు రైతులకు ప్రభుత్వ రైతు సాయం, పెట్టుబడి అందక, పెట్టుబడులు పెట్టలేక ఎదురు చూస్తున్నారు. ఎకరా కంది సాగుకు సుమారు రూ. 15వేలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దుక్కి దున్నడం మొదలు విత్తులు వేయడం కోసం ట్రాక్టర్ బాడుగా గంటకు రూ. 1500 వరకు పక్కన పెట్టాల్సిందే. కూలి విషయానికొస్తే మహిళలకు రూ. 500, పురుషులకు రూ. 800 లెక్కన ఇవ్వాలి. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం రైతు భరోసా (అన్న దాత సుఖీభవ) గురించి కనీస ప్రకటన చేయక పోవడంతో అన్నదాతలు ఆవేదనలో మునిగిపోయారు.



> **వెంటనే ఆదుకోవాలి:** గత వైఎస్సార్ సీపీ పాలనలో మే నెలలోనే ఖరీఫ్ సీజన్‌కు రైతు సాయం నగదు అందింది. ఇప్పటి ప్రభుత్వం రూ. 20 వేలు అని చెప్పి ఇప్పటికీ దాని ఊసే ఎత్తలేదు. ప్రభుత్వం తక్షణం సాయం అందిస్తే దుక్కులకు, ఎరువులకు పెట్టుబడులుగా ఉపయోగ పడతాయి.
> నరాల వెంకటరెడ్డి (ఎగువపల్లి గ్రామం)

తల్లిపాలు దివ్య ఔషధం


హాజీపురంలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు


సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృపావరం


అవగాహన ర్యాలీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, సీడీపీఓ, డాక్టర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు

పామూరు: తల్లిపాలు బిడ్డలకు దివ్య ఔషధంతో సమానమని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓ పి.సరోజిని, ఎంపీడీఓ పల్లెల పుట్టారెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ హాలులో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం సూపర్‌వైజర్లు గోళ్ల పద్మజ, ఎంవీఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ, సీడీపీఓ, ఎంపీడీఓలు మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలను బిడ్డకు తాగించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా సమయపాలన పాటించి తీసుకోవాలని తద్వారా గర్భిణి, బాలింత ఆరోగ్యంగా ఉండి బిడ్డలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈసందర్భంగా సీహెచ్‌సీ డాక్టర్ గద్దే హేమసుధ పిల్లలకు పాలు తాగించే విధానంలో తీసుకోవాల్సిన మెళకువలు, జాగ్రత్తలు తెలిపారు. తల్లికి చిన్నపాటి అనారోగ్యం చేసినా వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఇరువురికి సీమంతం నిర్వహించి అనంతరం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. డాక్టర్ గద్దే హేమసుధ, డాక్టర్ రవళి ప్రియాంక, డాక్టర్ షేక్ రుబీనా, హెచ్‌ఈఓ బ్రహ్మానందం, గద్దే అనిత, షేక్. రమీజా, వీవీ నాగవాణి, రామసుబ్బులు, ఇర్రి కృష్ణవేణి, ఝాన్సీ, షేక్ మెహరాజ్, షేక్ రూహి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: తల్లిపాలు ప్రకృతి వరప్రసాదమని వెలిగండ్ల ప్రాజెక్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి. కమలకుమారి అన్నారు. శుక్రవారం హాజీపురంలో జరిగిన తల్లి పాల వారోత్సవాల్లో మాట్లాడారు. బిడ్డపుట్టిన గంట తరువాత తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించాలన్నారు. అలాగే బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. వీటిలో ఎక్కువ రోగ నిరోధక శక్తి ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు డి.పద్మజ, ఆదిలక్ష్మి, లలితమ్మ, జ్యోతి, సావిత్రి, బాలకోటమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మాచవరం గ్రామంలో..

మండలంలోని మాచవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–2లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి సీడీపీఓ ప్రభావతి మాట్లాడుతూ తల్లిపాల వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. డబ్బా పాలు, పోతపాలు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. పంచాయితీ కార్యదర్శి అంజయ్య, ఏఎన్‌ఎం మంజుల పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం అన్నారు. పెదరాజుపాలెంలో శుక్రవారం మాట్లాడుతూ ముర్రుపాలు తాగినవారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. హెచ్‌ఎం లక్ష్మీనరసయ్య, ఎంఎల్‌హెచ్‌పీ జి.ధనలక్ష్మి, నాగమణి, సునీత, లక్ష్మీరేఖ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి సురేష్


దశదిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ పటేల్ తల్లి ఖాసింబీ దశదిన కర్మకు మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. పటేల్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ సుల్తాన్, మాలె రంగారెడ్డి, షేక్ కరీం, కాళహస్తి వెంకారెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, షేక్ జిలాని, పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శ


పటేల్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ పటేల్‌ను శుక్రవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల పటేల్ తల్లి ఖాసింబీ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పటేల్‌ను ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శించి, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయన వెంట వార్డు మెంబర్లు షేక్ ముజీబ్, షేక్ అల్లాభక్షు, శ్రీనివాసులరెడ్డి, షేక్ రహీమ్, షేక్ జావీద్, షేక్ మహమ్మద్ బాషా, సవళం కోటేశ్వరరావు, తాటిపర్తి ప్రణయ్ ఉన్నారు.

42.6 మి.మీ వర్షపాతం

కనిగిరి రూరల్: కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో 42.మి.మీ వర్షపాతం నమోదు కాగా, సరాసరిన 3.3 మి.మీ వర్షపాతం నమోదు అయినట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. కనిగిరి మండలంలో 4.0 మి.మీ, హెచ్‌ఎం పాడులో 36.0మి.మీ, మర్రిపుడిలో 2.6 మి.మీ నమోదైందన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ


విరాళాలు సేకరిస్తున్న కార్మిక సంఘ నాయకులు

కొండపి(సింగరాయకొండ): కేరళలోని వాయనాడ్ జిల్లాలో తీవ్ర వర్షాలతో కొండ చరియలు విరిగి పడి 600 మందికి పైగా గల్లంతయ్యారని, ఈ విపత్తులో సర్వం కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మిట్టపాలెంలో శుక్రవారం విరాళాలు సేకరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంకణాల ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కేజీ మస్తాన్, నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, సీహెచ్ అంకయ్య, కె.ఆదాం, సీఐటీయూ నాయకులు గడ్డం వందనం, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

వేలం ఆదాయం రూ.4.92 లక్షలు


భైరవకోనలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం, పుణ్యక్షేత్రం భైరవకోన ఆలయాలకు క్షేత్రంలో నిర్వహించుకునే వివిధ దుకాణాలకు శుక్రవారం వేలం ద్వారా రూ.4,92,500 ఆదాయం వచ్చినట్లు ఈఓ నర్రా నారాయణరెడ్డి తెలిపారు. దేవస్థానం ఆవరణలో దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు.. చీమకుర్తి గ్రూప్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.బి.భాస్కర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఫ్యాన్సీ ఐటమ్స్ దుకాణం కోసం రూ.3.75 లక్షలు, పటాలు, సీడీల దుకాణంకు రూ.65 వేలు, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునేందుకు రూ.52,500 కలిపి మొత్తం రూ.4,92,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ట్రస్ట్‌బోర్డ్ మాజీ చైర్మన్ గుంటిమడుగు వెంకట్రామరాజు, ముప్పాళ్ల నరసరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


చిన్నక్క భౌతిక ఖాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల

వైఎస్సార్ సీపీ నాయకునికి మాతృ వియోగం

పీసీపల్లి: మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు చాగం బ్రహ్మారెడ్డికి మాతృమూర్తి చాగం చిన్నక్క (89) మంగళవారం రాత్రి మరణించింది. చిన్నక్క బౌతికఖాయాన్ని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నక్క కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, మండల సేవదళ్ అధ్యక్షుడు మూలె రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ గుంటగాని భాస్కర్, లెక్కల కొండారెడ్డి, కొండ్రు నరసింహారావు, కేతినేని నాగేశ్వరరావు, చెన్నయ్య, ఎర్రయ్య, నల్లగంగుల శ్రీను, బత్తుల శివ కృష్ణారెడ్డి, చెరుకూరి అనిల్, గొబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి


గొంటు పెద యోగిరెడ్డి (ఫైల్)

మద్దిపూడి: మద్దిపూడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గొంటు పెద యోగిరెడ్డి(75) గురువారం రాత్రి మృతి చెందినట్లు ఆయన కుమారుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. 1987లో సమితులు మండల వ్యవస్థగా మారిన సమయంలో యోగిరెడ్డి మండల ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. వైఎస్సార్ సీపీలో కీలక నాయకుడిగా సేవలందించారు. యోగిరెడ్డి మృతదేహానికి పార్టీ నేతలు నివాళులర్పించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నాయకులు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొంటు శివారెడ్డి, చేరెడ్డి పెద్దిరెడ్డిలు, గొంటు నర్సారెడ్డి ఉన్నారు.

ముమ్మరంగా ఏపీటీఎఫ్ సభ్యత్వాలు


హనుమంతునిపాడులో సభ్యత్వాలు చేస్తున్న ఉపాధ్యాయులు

హనుమంతునిపాడు: మండలంలో శుక్రవారం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేయించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ హనుమంతునిపాడు, వేములపాడు, దాసరిపల్లి, కోటతిప్పల, కేజీబీ, కొండారెడ్డిపల్లి, మహమ్మందాపురం, దాసరిపల్లి పాఠశాలల్లోని 50 మంది ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు చేశామన్నారు. ఏపీటీఎఫ్ సంఘ నాయకులు, ఉపాధ్యాయుల సమస్యలకు ఎల్లవేళలా కృ షి చేస్తుందన్నారు. 117 జీఓ రద్దు చేయాలని పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లిష్ మీడియాలు అలాగే ఉంచాలన్నారు. ప్రతి పాఠశాలలో హెచ్‌ఎంను నియమించాలన్నారు. ఏపీటీఎఫ్ సంఘ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజకుమార్, ఈ శాఖ మండల అధ్యక్షుడు కేవీ సుబ్బయ్య, పాకాల శ్రీనివాసులు, కె.రామోహన్, గాలి శ్రీకాంత్, మాలకొండయ్య, హజరత్‌రెడ్డి, జి.రామక్రిష్ణ దండే శ్రీనివాసుల తదితరులున్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం


విద్యార్థులకు ఆర్యోగంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయి సుచరిత

మద్దిపూడి: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని కాకర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి సాయి సుచరిత పేర్కొన్నారు. శుక్రవారం కాకర్లలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచుకోవాలని, ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే సమీప వైద్యశాలకు రావాలన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంక్షేమ హాస్టల్ అధికారి హరిబాబు, ఎంపీహెచ్‌ఈఓ ఏడుకొండలు, ఫార్మసిస్ట్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఏఎన్‌ఎం శ్రీలక్ష్మీమార్త పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి


టంగుటూరులో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం


టంగుటూరు: మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన శుక్రువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. టంగుటూరుతోపాటు పలు గ్రామాలల్లో మంచి నీటి సమస్య అధికంగా ఉందని, పైప్‌లైన్ లీకేజీలను అరికటట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. టంగుటూరు ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు మాట్లాడుతూ టంగుటూరులో మంచి నీటి పైపు లైన్లు పగలడం వల్ల నీటి సమస్య అధికంగా ఉందన్నారు. ఎస్సీ కాలనీలో ఓ వర్గానికి మాత్రమే ట్యాంకర్‌తో నీరు తోలుతుండటంతో మిగిలిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎవరు నీరు తోలుతున్నారో తమకు తెలియదని పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెప్పడాన్ని తప్పుబట్టారు. ట్యాంకర్లతో కొంత మందికే నీరు సరఫరా చేయడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీటీసీ చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

కోర్టు ఉద్యోగులకు హెల్మెట్ల పంపిణీ

కనిగిరి రూరల్: మాజీ ఏజీపీ, సీనియర్ న్యాయవాది దివంగత కొప్పల్లి సుబ్బారాయుడు ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని కేఎస్ఆర్ లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఉద్యోగ, సిబ్బందికి హెల్మెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్కే అబ్దుల్ గఫార్, సీనియర్ న్యాయవాది చింతంగుంట్ల సాల్మన్ రాజు, ఏజీపీ సాని కొమ్ము శ్రీనివాసులరెడ్డిలు మాట్లాడుతూ న్యాయవాదులకు ఆదర్శ ప్రాయుడు దివంగత కొప్పల్లి సుబ్బారాయుడు అని కీర్తించారు. కోర్టు సూపరింటెండెంట్ నాగిరెడ్డి, న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అచ్చాల ఆది నరసారెడ్డి, యరజాల బాలనారాయణ, న్యాయవాదులు బలసాని మోహన్, అచ్చుత సుబ్బారావు, బుర్రి శ్రీను, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


హెల్మెట్లు ఇస్తున్న కేఎస్ఆర్ లా అసోసియేట్స్ సభ్యులు, చైర్మన్ గఫార్

అనుమతుల మేరకే పొగాకు పండించండి


పంట పరిశీలిస్తున్న పొగాకు బోర్డు అధికారులు

వలేటివారిపాలెం: మండల కేంద్రం వలేటివారిపాలెంలో జనుము పంటను పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, పొగాకు బోర్డు కందుకూరు సూరింటెండెంట్ రాజగోపాల్‌రెడ్డి, ఎక్షన్ మేనేజర్ దామోదర్ శుక్రవారం పరిశీలించారు. పచ్చి రొట్ట వలన పొగాకు కూడా అధికంగా దిగుబడి వచ్చి నాణ్యమైన పొగాకు పండించవచ్చాన్నారు. బోర్డు అనుమతి వరకే పొగాకు పంట పండించాలని తెలిపారు.

కల్యాణ మండపం కోసం స్థల పరిశీలన

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని మదనవేణుగోపాలస్వామి ఆలయంలో గోశాల, వెంకటేశ్వర ఆలయం, కల్యాణ మండపం నిర్మాణం కోసం ఆలయ ప్రాంగణంలో గల స్థలాన్ని శుక్రవారం గుంటూరు జోన్ డిప్యూటీ ఇంజనీర్ ఇ.జనార్దనరావు, ఈఓ ఎస్.జి.నరసింహబాబుతో కలిసి పరిశీలించారు. ఆలయ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం, మాజీ చైర్మన్ కావేటి సుబ్బయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.